RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 14 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 398 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# అడుగంటిన భూగర్భజలాలు

- నీళ్లు లేక ఎండుతున్న పంటలకు ట్యాంకర్లతో నీరు
- తిమ్మారెడ్డిగూడ రైతుల అవస్థలు
- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రమవుతోంది
- వర్షాలు పడకపోవడంతో పాటు ఉన్న భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు పంటలను బతికించుకునేందుకు ట్యాంకర్లను తెప్పించుకునే దుస్థితి ఏర్పడింది.



హైదరాబాద్

వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నాడు. పొలంలో నీరు లేక వరి పంట ఎండిపోతుండటంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పంటకు అందిస్తున్నారు. రోజుకు రూ.1,000 అద్దె చెల్లిస్తూ పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతుల పరిస్థితి అన్నదాతల కష్టాలకు అద్దం పడుతోంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాజు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు తగ్గిపోయితున్నాయి. దాంతో బోరుబావుల్లో నీటి మట్టం పడిపోవడంతో సకాలంలో నీరు అందడం లేదు. దీనికి తోడు విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో పంటకు నీరు పెట్టలేని పరిస్థితి నెలకొంది. పంటకు నీరు అందక ఎండిపోతుండటంతో ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపాడు. గత వారం రోజులుగా రోజుకు 10 నుంచి 15 ట్యాంకర్ల నీటిని పొలానికి - మిగతా3లో



## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారి కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా
- గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

# రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

- నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఢిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం
- గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి.
- గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దు
- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం
- ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలి
- పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు





హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఢిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమెల్యేలు సైతం పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు - మిగతా3లో

## శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం





# స్వరాష్ట్రానికి కాంగ్రెస్ నేతలు

- ముగిసిన టీ కాంగ్రెస్ నేతల ఢిల్లీ పర్యటన..
- హైదరాబాద్‌కు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి
- 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' నిరసన ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు..
- ఇండీ కూటమి సమావేశం అనంతరం స్వరాష్ట్రానికి పయనం
- 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొన్న నేతలు



హైదరాబాద్/ఢిల్లీ

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల ఢిల్లీ పర్యటన ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరారు. రాత్రి 8 గంటల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, రోహిన్ రెడ్డిలు ఢిల్లీ నుంచి బయలుదేరినట్లు సమాచారం. ఏఐసీసీ పిలుపు మేరకు ఆదివారం ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు మూడు రోజుల పర్యటన అనంతరం స్వరాష్ట్రానికి తిరుగు ప్రయాణమయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డీసీసీ అధ్యక్షులతో పాటు మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, యువజన - మిగతా3లో



## లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వాదనలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్
- లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని భారత్ మరోసారి స్పష్టం చేసింది
- చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఆ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది.
- "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం
- చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్



- ఎల్బీనగర్ - హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం
- కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు ఆమోదముద్ర పడింది.
- అలాగే పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్ వేలకు ఆమోదం
- ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌కు ఆహ్వానం

హైదరాబాద్

రాష్ట్రంలో చేపట్టనున్న కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఎల్బీనగర్–హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. అలాగే కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఐకానిక్ బ్రిడ్జ నిర్మాణం వల్ల జాతీయ రహదారి 167పై తెలంగాణ నుంచి ఏపీకి అనుసంధానం జరిగి, రవాణా - మిగతా3లో



## దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

# చుక్క నీరు కూడా దొరకదు! పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలు

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13** భారతదేశం తీవ్రమైన నీటి సంక్షోభం వైపు వేగంగా అడుగులు వేస్తోంది. శీతాకాలంలోకి అడుగుపెడుతున్న వేళ తక్కువ వర్షపాతం నమోదు కావడం, ప్రాజెక్టులలో నీటి నిల్వలు పడిపోవడం, నిరంతరం పాతాళానికి పడిపోతున్న భూగర్భ జలాలు దేశాన్ని తీవ్ర ఆందోళనలో పడేస్తున్నాయి. పైకి సాధారణంగా కనిపించే ఈ తాగునీటి కొరత వెనుక అత్యంత భయాందోళన కలిగించే భవిష్యత్ గండం దాగి ఉంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి, పంటలకు సాగునీటి అవసరాలు.. నగరాల్లో వినియోగం పెరిగే సరికి ప్రత్యామ్నాయ నీటి వనరులు లేక దేశం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉంది. వర్షపాతం ఖాళీ చేసిన రిజర్వాయర్లు.. ఊహించని నష్టం! రుతుపవనాల సమయంలో సాధారణం కంటే దాదాపు 12.56 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో డ్యామ్‌లు, జలాశయాలలో నిల్వలు అడుగంటాయి. కేంద్ర జల సంఘం లెక్కల ప్రకారం.. దేశంలోని 178 కీలక రిజర్వాయర్లలో పదేళ్ల సగటు కంటే అతి తక్కువ నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఇది కేవలం గణాంకాల సమస్య మాత్రమే కాదు; అనేక జిల్లాల్లో ఇప్పటికే అత్యవసర పరిస్థితులు తలెత్తాయి. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో జలాశయాలు ఖాళీ అయి ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి రాగా, హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు తగ్గిపోవడంతో తెలంగాణ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు. 'ఎల్ నినో' దెబ్బ.. రాబోయే రోజుల్లో మరింత గండం! పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఏర్పడే 'ఎల్ నినో' మరింత బలపడుతోందని, ఇది వాతావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో ఎల్ నినో ప్రభావం వల్ల నైరుతి రుతుపవనాలు బలహీనపడటంతో పాటు రాబోయే కాలంలో వర్షాలు మరింత తగ్గే అవకాశం ఉంది. శీతాకాలం, ఎండకాలం ముందుకుసాగే కొద్దీ ప్రాజెక్టుల్లోకి నీటి రాక పూర్తిగా నిలిచిపోయి, ఆవిరి కావడం వల్ల ఉన్న నిల్వలు వేగంగా ఖాళీ అవుతాయి. రాబోయే వేసవి కాలం నాటికి పంటలకు, తాగునీటికి డిమాండ్ పతాక స్థాయికి చేరి తీవ్రమైన దుర్భర పరిస్థితులు తలెత్తవచ్చని వాతావరణ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. భూగర్భ జలాలు ఖాళీ.. పాతాళానికి పడిపోతున్న మట్టాలు! రిజర్వాయర్ల పరిస్థితి ఇలా ఉంటే, పాతాళంలో ఉన్న భూగర్భ జలాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. దేశంలో ప్రతీ ఏటా తోడేస్తున్న భూగర్భ జలాల పరిమాణం పునరుద్ధరణ సామర్థ్యాన్ని మించిపోతోంది. దేశవ్యాప్తంగా క్షీణించిపోయాయి. వర్షాభావ పరిస్థితులు వచ్చినప్పుడల్లా బావులు, బోర్లపైనే విపరీతమైన భారం పడుతుండటంతో నీటి మట్టాలు మరింత లోతుకు పడిపోతున్నాయి. దీనివల్ల బోర్లు ఎండిపోయి, సాగునీరు దొరకక చిన్న




తరహా రైతులు, పేద వర్గాలు తీవ్ర ఆర్థిక, జీవనోపాధి సంక్షోభంలో కూరుకుపోతున్నారు. మన ముందున్న అసలైన పరీక్ష.. ముందున్న పొడి వాతావరణం, ఎండ కాలాన్ని దేశం ఎలా తట్టుకోబోతోందనేదే ఇప్పుడు అసలైన ప్రశ్న. కేవలం ట్యాంకర్లతో నీటిని పంపిణీ చేయడం తాత్కాలిక ఊరటనే ఇస్తుంది తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు తాగునీటి సరఫరాకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, సరఫరా వ్యవస్థల్లో లీకేజీలను అరికట్టడం, వ్యర్థ నీటిని శుద్ధి చేసి తిరిగి ఉపయోగించడం వంటి చర్యలు వేగవంతం చేయాలి. వ్యవసాయంలో నీటి వృధాను అరికట్టే సాగు పద్ధతులను ప్రోత్సహించకపోతే, రాబోయే రుతుపవనాలు వచ్చేసరికి దేశంలోని అనేక ప్రాంతాలు తీవ్ర జలగండంలో చిక్కుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## రంగారెడ్డి జిల్లా బతుకమ్మ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి మరియు అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి మరియు అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి గార్ల సమక్షంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా బతుకమ్మ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించడం జరిగిందని పేర్కొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా. కె. రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందని తెలిపారు. మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా జరుపుకోవాలని, బతుకమ్మ వేడుకల్లో అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీజీఓల సంఘం రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ శ్రీమతి రేవతి గారు మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీన టీజీఓ భవన్, నాంపల్లి, హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 15వ తేదీన రంగారెడ్డి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా స్థాయి బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వైభవాన్ని చాటుతూ, బతుకమ్మ పండుగ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని మహిళా ఉద్యోగులందరూ సమష్టిగా కృషి చేయాలని,బతుకమ్మ పండుగ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ శ్రీమతి రేవతి, కేంద్ర మహిళా విభాగం కోశాధికారి శ్రీమతి శాంతిశ్రీ గారితో పాటు డి. సైదమ్మ, బాలేశ్వరి,రాణి, రాకేష్, మహేష్, ఐశ్వర్య, స్వప్న, సంధ్య, జ్యోత్స్న, ప్రమీల, లావణ్య, స్వాతి, పద్మాంజలి, సమంత, శ్రీదేవి, మైతిలి, రాజ్యలక్ష్మి, రజిత, కరుణ, రవాణి, భాను, పుల్లమ్మ, ప్రశాంతి, మమత, శ్రీలత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామ్ మనోహర్ లోయ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




డాక్టర్ రామ్ మనోహర్ లోయ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ సిద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 23 మార్చి 1910 అక్బర్పూర్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము 12 అక్టోబర్ 1967 వయసు 57 సంవత్సరం న్యూఢిల్లీ విద్యాబీఏ పూర్వ విద్యార్థి కలకత్తా యూనివర్సిటీ తల్లిదండ్రులు హీరోలాల్ అనుచంద గౌరవాలు డాక్టర్ రామ్ మనో రోహిత్యా న్యాయ కళాశాల ఇతని పేరు మీద ఉన్నది ఢిల్లీలోని రాంపల్లి హాస్పిటల్ ఇతని పేరు మీద ఉన్నది కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ సోషలిక్ పార్టీ రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ ఇతని పేరు ఉన్నది ఈరోజు రామ్ మనోహర్ లోహియా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్న సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వర ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు ఈసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన అర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని రోజులు బీసీ ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితులు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటిమె పనితో ఇంటర్ఫేస్ కలిగి ఉంది ఆమె బంక మట్టి యొక్క ఎక్స్రే నిర్మాణాన్ని నమూనాలతో రేఖాగణితంగా పోల్చింది కనెక్షన్ ని కనుగొనడంలో ఆకర్షితులైంది ఈరోజు పూర్ణిమ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13** అమీన్‌పూర్‌లోని ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు ఈ రోజు అమీన్‌పూర్‌లోని శ్రీవాణి నగర్‌లో ఉన్న ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు కల్పిస్తున్న వసతి, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత మరియు ఇతర మౌలిక సదుపాయాల గురించి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులకు నాణ్యమైన ఆహారం, తగిన వైద్య సంరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి ఆరోగ్యం, భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడిన కార్యదర్శి గారు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు మరియు వారి దైనందిన జీవన పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి శారీరక సంరక్షణతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మీయత, గౌరవం మరియు భావోద్వేగపరమైన మద్దతు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధుల హక్కులు, సంక్షేమం మరియు చట్టపరమైన రక్షణ గురించి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ, సంక్షేమానికి సంబంధించిన చట్టపరమైన నిబంధనల గురించి వివరించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, వారి హక్కులకు భంగం కలిగించడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు చట్టపరమైన సహాయం పొందవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని, న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు సంస్థను సంప్రదించవచ్చని వివరించారు. వృద్ధులకు తమ హక్కులపై అవగాహన కల్పించడం, వారి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను చూపించడం న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశ్యాలలో భాగమని తెలిపారు. అలాగే, కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రేమ, గౌరవం, ఆప్యాయతతో వ్యవహరించాలని, వారి అవసరాలను గుర్తించి తగిన సంరక్షణ అందించాలని సూచించారు. వృద్ధులు సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ, వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమాల నిర్వహణలో పరిశుభ్రత, భద్రత, వైద్య సేవలు మరియు వృద్ధుల వ్యక్తిగత గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వృద్ధుల సమస్యలను సానుభూతితో విని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా వారు సురక్షితమైన వాతావరణంలో జీవించేలా చూడాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున నిర్వహించే న్యాయ అవగాహన కార్యక్రమాల ద్వారా వృద్ధులు సహా సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయంపై అవగాహన కల్పిస్తూ, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన సహాయ సేవలను చేరువ చేయడానికి కృషి చేస్తున్నట్లు కార్యదర్శి గారు తెలిపారు. ఈ సందర్శన వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు ఉచిత న్యాయ సహాయంపై అవగాహన పెంపొందించే దిశగా నిర్వహించబడింది.

## అమరవేణి నర్సా గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు చంద్రన్న ప్రజా సంఘాల నాయకులు



ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అమరవేణి సిద్ధార్థ బహుజన్ గౌడ్ గారిది నెల మాసికం ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ నాయకులు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గంట సత్యం టి ఏ కె ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంటు శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు పెద్ది రాజన్న ఇంజనీర్ పోచన్న తోటరాజు లింగు వీ,నర్సయ్య ఏ రాజేశ్వర్ వివిధ ప్రజాసంఘాల గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. సిద్ధార్థ బహుజన్ గౌడ్ తల్లి తండ్రులను అమరవేణి నర్సాగౌడ్ నిర్మల మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు.

## ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేమమైన చర్య..!

**దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి..**
**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి**



**మహాన్ న్యూస్, సిద్దిపేట, అక్టోబర్, 13** విగ్రహా ధ్వంసం రజకుల ఆత్మగౌరవంపై దాడేనని రజకుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రజక జాతి ఏకమైతే ఉద్యమం తప్పదని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ హెచ్చరించారు. మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన పై అధికారులు పోలీసు యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల రాష్ట్రంలో ఉన్న రజకులంతా ఏకమై ఉద్యమిస్తామని వెల్లడించారు. నిన్నటి సోమవారం రోజున ఐలమ్మ విగ్రహాన్ని ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేసిన కుల అహంకార దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల సత్య స్వామి, జూపల్లి నర్సింలు, తొగుట మండల అధ్యక్షుడు చందు, శ్రీనివాస్, వేణు, కర్ణాకర్, సంజీవ్, నాగరాజ్, పరుశురాం, యాదగిరి, శ్రీను, భాను ప్రసాద్ లు పాల్గొన్నారు...

## ప్రభుత్వ జూనియర్ కకళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాత సామాగ్రి విక్రయం

**కళాశాల ప్రిన్సిపల్ పైన చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న జూవీ నాయకులు**



**మహాన్ న్యూస్ దుబ్బాక, అక్టోబర్ 13:** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనికిరాని పాత సామాగ్రిని (స్క్రాప్) అమ్మకం పేరిట ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్మకం చేసిన కళాశాల ప్రిన్సిపల్ పైన తగు చర్యలు తీసుకోవాలనీ కోరుతూ జూవీ పార్టీ ఆధ్వర్యంలో దుబ్బాక తహాశీల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చారు.అనంతరం జూవీ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన పాత వస్తువులను కొంత పనికిరాని సామాగ్రినీ విక్రయించే విషయంలో సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ గారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సామాగ్రి కొనుగోలు చేసిన వ్యక్తి నుండి రూ. 5,000/- కన్నా ఎక్కువ ఉన్నట్లయితే బ్యాంకు చెక్కు గానీ,నేరుగా ఖాతాకు కానీ డబ్బులు జమ చేయాలి. అలాంటిది డబ్బులు నగదుగా తీసుకోవడం నిబంధనలు ఉల్లంఘించినట్లు స్పష్టం అవుతోందనీతెలిపారు.ూ్యూరాజ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సామాగ్రిని విక్రయించారనీ కళాశాలకు సంబంధించిన పురాతన సామాగ్రిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల లిఖితపూర్వక అనుమతి తీసుకోవడంతోపాటు,ూ్యూరాజ కళాశాల కమిటీ ఆమోదంతో ఏ ఏ సామాగ్రి అమ్మకానికి పెడుతున్నారో స్పష్టంగా పేర్కొంటూ వివిధ రకాలైన ప్రసార మాధ్యమాలలో టెండర్ ప్రకటన ద్వారా కొనుగోలుదారులను ఆహ్వానించి,ఎవరు ఎక్కువ వేలం వేస్తే వారికే ఆ సామాగ్రిని విక్రయించాల్సి ఉంటుందనీ.కానీ ఈ కళాశాలలో మాత్రం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కళాశాల ప్రిన్సిపాల్ గారు వ్యక్తిగత నిర్ణయంతో సామాగ్రిని విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు స్పష్టమవుతుందనీ విమర్శించారు.ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలలకు అన్ని రకాల మెయింటెనెన్స్ ఖర్చుల కింద ఇంటర్మీడియట్ అధికారులు వివిధ గ్రాంట్ల రూపంలో ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నారనీ అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా సామాగ్రిని విక్రయించడం సరైనది కాదు విమర్శించారు.కావున తహాశీల్దార్ గారు జోక్యం చేసుకొని ప్రిన్సిపల్ గారిపై తగు చర్యలు తీసుకొని కళాశాల కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ జూవీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్,నాయకులు వీణ. సాజిద్, కంపే ఎల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ద

## మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణవీర మాత చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ద్వాంసం చేసిన దుండగాలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక**



తేదీ :13-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ వీర మాత చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ద్వసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి తెలంగాణ ఐలమ్మ రజక సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సుంకేటపోశెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు.

మహాన్ న్యూస్

# డాక్టర్ పూర్ణిమ స్నేహ గారి జయంతి సందర్భంగా అభినందనలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

డాక్టర్ పూర్ణిమ సింహ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్ణిమ జననము 12 అక్టోబర్ 57 జన్మస్థలం కర్ణాటక బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 11 జులై 2015 మరణ స్థలము బెంగుళూరు భారతదేశం వయసు 87 సంవత్సరంలో జాతీయత భారతీయురాలు రంగంలో ప్లే మినరల్స్ యొక్క ఎక్రే క్రిస్టల్ గ్రాఫిక్ పూర్తి సంస్థలు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూర్ చదువుకున్న సమస్యలు రాజా బజార్ సైన్స్ కాలేజ్ కలకత్తా విశ్వవిద్యాలయం పరిశోధన సలహాదారులు సత్యేంద్రనాథ్ గౌడ్స్ ప్రసిద్ధి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి బెంగాలీ మహిళ డాక్టర్ పూర్ణిమ 12 అక్టోబర్ 1927 రోజున జన్మించినారు మరణము 11 జులై 2015 ఒక భారతీయ భౌతిక శాస్త్రవేత్త భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి బెంగాలీ మహిళల్లో ఒకరు క్లే మినరల్స్ యొక్క ఎక్రే కృష్ణల్లాగ్రఫీ రంగంలో ఆమె అద్భుతమైన పని సాధించింది ఆమె సాంప్రదాయ యుగంలో ప్రగతిశీల కుటుంబంలో పెరిగినారు ఆమె తన విద్యను కొనసాగించగలిగింది ఆమె భౌతిక శాస్త్రం పై తన అభిరుచిని కొనసాగించగలిగింది గానం పెయింటింగ్ రచన వంటి కళాత్మక కార్యకర్తలలో పాల్గొనగలిగింది పూర్ణిమ 12 అక్టోబర్ 1927 అభ్యుదయ కుటుంబంలో డాక్టర్ నరేష్ చంద్ర సేన్ గుప్త యొక్క చిన్న కుమార్తెగా జన్మించింది ఆమె రాజ్యాంగ న్యాయవాది అభ్యుదయ రచయిత బెంగాల్ ఆంగ్లంలో 65 పుస్తకాలు అనేక వ్యాసాలు రాసినారు వాటిలో కొన్ని స్త్రీల విద్యలను పురుషులు స్త్రీలకు సమాన హక్కులను నిర్వచించారు ఆమె భారత దేశంలోని గిరిజన ప్రజలకు సంస్కృతిని అర్థం చేసుకోవడంలో గణనీయమైన కృషి చేసిన విశ్వభారతి విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రముఖ మానవ శాస్త్రవేత్త ప్రొఫెసర్ సూరజ్ సింగ్ చంద్ర సింహాను వివాహం చేసుకుని ఆమె కుమార్తెలు సుపూర్ణ సింహ ఇద్దరు వరుసగా రామన్ దేశ ఇనిస్టిట్యూట్ ఇండియన్ స్టాటిస్టల్ ఇనిస్టిట్యూట్లో భౌతిక శాస్త్రవేత్తలు ఆమె భర్తతో కలిసి వారు గిరిజన పిల్లల కోసం శాంతినికేతన్ లో మేళా మేష ఆర్ పాఠశాల అని అనధికారిక పాఠశాలలో కూడా ప్రారంభించారు పూర్ణిమ ప్రారంభం విద్యాభ్యాసం కలకత్తాలోని బాలికల కోసం లేక్ స్కూల్లో ప్రారంభమైంది దీనిని ఆమె అక్క సుష్మ సీన్ గుప్తా స్థాపించినారు ఆమె తర్వాత అశుతోష్ కాలేజీలో చేరింది ఆ తర్వాత స్కాటిష్ చర్చ్ కాలేజీలో చేరింది చివరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక రాజ్యా బజార్ సైన్స్ కాలేజీలో చేరినైజేషన్ లో కలకత్తా యూనివర్సిటీ నుండి ఫిజిక్స్ లో పీహెచ్డీ పొందిన మొదటి మహిళా వాంటెడ్ మెకానిక్స్ లో చేసిన కృషికి ప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత సైందాన్తిక భౌతిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ సత్యేంద్రనాథ్ బోస్ యొక్క ఆశితురాలు ఆమె ఒక కళాకారునిగా రచయితగా సంగీత వృద్ధాశ్రమాలుగా తన సృజనాత్మక ప్రతిభను చాటుకుంటూనే శాస్త్రవేత్తగా అనేక ప్రమాణాలను మెదక్ కోల్పోయింది ఆమె సొంత కళాత్మక అభిరుచులు విభీర్ణమైన యామిని గంగూలీ నుండి హిందుస్థాని శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం ప్రసిద్ధ చిత్రకారుడు గోపాల్ గోష్ నుండి పెయింటింగ్ చేయడం వంటిల్లు ఉన్నాయి ఆమె పండిత్ న్యాయం ప్రకాష్ గౌష్ నుండి తబలా పాటలు కూడా నేర్చుకుని ఆమె ఇతర ప్రతిఫలలో శిల్పకళా పెయింటింగ్ ఉన్నాయి సైన్స్ లో పూర్ణిమ కేరి అనేక శతాబ్దాలుగా సాగింది కే మినరల్స్ యొక్క ఎక్స్టల్లాగ్రఫీలో డాక్టర్ పొందింది ఆమెనేటి ఫిఫ్టీ సెక్స్ నుండి 1957లో ప్రొఫెసర్ సత్యేంద్ర మార్గదర్శకత్వంలో రాజా బజార్ సైన్స్ కళాశాల విద్యార్థిగా కలకత్తా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ పొందింది విజిక్స్ లో డాక్టర్ పొందిన తొలి బెంగాల్ మహిళగా గుర్తింపు పొందింది ప్రొఫెసర్ సత్యనారాయణ పోస్టుల్లో చేయడం ప్రారంభంలో 62వ ప్రపంచ యుద్ధం తర్వాత కలకత్తా స్క్రాప్ గా విక్రయించిన మిగులు ఆర్మీ పరికరాలను పరిశోధించింది పూర్ణిమ సింహ డాక్టరు పరిశోధన కోసం అవసరమైన ఎక్రే పరికరాలను నిర్మించడానికి వీలు భాగాల కోసం వెతుకుతుంది 1953లో భూగోళము యొక్క మరొకవైపు డిఎన్ఏ నిర్మాణాన్ని విప్పుటకు ఎక్రే పద్ధతులు ఉపయోగించబడుతున్నాయని మనం గుర్తుంచుకోవాలి చాలా ఆసక్తికరంగా ఆమె పరిశోధనకు అస్సాం ఆయిల్ కంపెనీ నిధులు సమకూర్చింది ఆ కాలంలో పరిశోధన పరిశ్రమ సహకారం అంతగా వినబడలేదు ఆమెజారని నిర్మించడమే కాకుండా భారతదేశం నాలో మూలలో



నుండి వివిధ రకాల మట్టిని అధ్యయనం చేసింది తర్వాత డాక్టర్ సేన స్టోన్ బోర్డ్ విశ్వవిద్యాలయం యొక్క హరిజన్ ఆఫ్ లైఫ్ ప్రాజెక్ట్లో, 8,7,2022, బయో ఫిజిక్స్ విభాగంలో చేరారు ఇది ఆమె పనితో ఇంటర్ఫేస్ కలిగి ఉంది ఆమె బంక మట్టి యొక్క ఎక్రే నిర్మాణాన్ని నమూనాలతో రేఖాగణితంగా పోల్చింది కనెక్షన్ ని కనుగొనడంలో ఆకర్షితులైంది ఈరోజు పూర్ణిమ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## రైతులకు ఆదుకోక పోతే ఉద్యమిస్తాం.




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :13-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. సుంకేటపోశెట్టిఇప్పటికే బైంసా డివిజనవ్యాప్తంగా వర్షలు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, ఇనామ్ ద్వారా రైతులు అమ్ముతామంటే, సర్వర్ లు పనిచేయక పోవడం తొ రైతులు నానా ఇబ్బందులకు గురైతున్నారని, బి ఆర్ ఎస్ బిసి ప్రజా సంఘాల నాయకుడు, సుంకేటపోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగమార్కెట్ కమిటీ నిర్ణయించిన అడతి, హమాలి 1.50.తీసుకోవాల్సి ఉంటె ఏకంగా 3.రూపాయలు తీసుకోవడం ఎంతవరకు సబబు అని పోశెట్టి ప్రభుత్వానికి ప్రశ్నించ్చారు. ఇలాంటివి సంఘటనలు భవిష్యత్తు లొ జరగకుండప్రభుత్వ అధికారులు చోరువ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతలకు న్యాయం జర్గేవరకు రైతులతో కల్సి ఉద్యమిస్తామని ఆయన అన్నారు.

## త్రిబుల్ ఐటీ బాసరలో ఘనంగా ఆయుధ పూజ వేడుకలు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :13-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) బాసరలో దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల్లో జరిగిన ఈ వేడుకల్లో ప్రయోగశాల సిబ్బంది, అధ్యాపకులు, విభాగాధిపతులు, అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయంలో భాగంగా విశ్వవిద్యాలయంలోని వివిధ భవనాల ప్రధాన ద్వారాలను పూలతో అందంగా అలంకరించారు. అనంతరం కొబ్బరికాయలు, గుమ్మడికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందాలని, సిబ్బంది సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, చేపట్టిన పనుల్లో విజయాలు సాధించాలని దైవాన్ని ప్రార్థించారు. ముఖ్యంగా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆయుధ పూజ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయాల పట్ల తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ వేడుకల నిర్వహణకు సహకరించి, ప్రోత్సాహం అందించిన ఉపకులపతికి, పరిపాలనాధికారికి ప్రయోగశాల సిబ్బంది తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయ ఉద్యోగుల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల వారికున్న గౌరవాన్ని ప్రతిబింబించింది.

# జి ఎన్ సాయిబాబా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

జి ఎన్ సాయిబాబా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 1967 నుండి 2024 వరకు 12 అక్టోబర్ రోజున మరణించినాడు భారతీయ పండితుడు రచయిత మానవ హక్కుల కార్యకర్త ప్రొఫెసర్ ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆనంద్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసినాడు ఉగ్రవాద కార్యకలాపాల విరోధక చట్టం కింద ఆయనను 2017 లో జైలులో నిర్బంధించగా 2024లో నిర్దోషి అని తేలడంతో విడుదల చేశారు 1967 అమలాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అప్పుడు తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము 12 అక్టోబర్ 2024 వయస్సు 57 సంవత్సరంలో మరణ స్థలము నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం భారతదేశ వృత్తి మానవ హక్కుల ఉద్యమకారుడు ప్రొఫెసర్ రచయిత భాష తెలుగు ఆంగ్ల హిందీ జాతీయత భారతీయుడు పూర్వ విద్యార్థి ఎస్ కే బి ఆర్ కళాశాల బిఏ హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఢిల్లీ విశ్వవిద్యాలయం పిహెచ్డి దాంపత్య భాగస్వామి వసంతకుమారి జీవిత విశేషాలు గోకరకొండ నాగ సాయి బాబా ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అమలాపురంలో పేద రైతు కుటుంబంలో జన్మించిన తన భార్య తెలిపిన విశాల ప్రకారం వారి గృహానికి విద్యుత్ సౌకర్యం కూడా లేదు. ఐదేళ్ల వయసులోనే పోలియోస్ షో కి రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి స్థానికంగా విద్యాభ్యాసం చేసిన తర్వాత అమలాపురంలోని శ్రీ కోనసీమ బానోజీ రామర్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేశాడు హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు అతను సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ లో కూడా విద్యాభ్యాసం చేసినాడు తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆనంద్ కళాశాలలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకులుగా చేరినాడు 2013లో పీహెచ్డీ పూర్తి చేసినాడు ఉద్యమ జీవితం అమలాపురంలో గ్రాడ్యుయేషన్ చేస్తున్న కాలంలోనే అతను వామపక్ష రాజకీయాల వైపు ఆకర్షితులయ్యాడు ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం ఏఐఆర్పిఎఫ్ లో చేరాడు 1992లో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో చదివేటప్పుడు ఆ ఫోరం ఆంధ్రప్రదేశ్ కమిటీకి ప్రధాన కార్యదర్శి అయ్యాడు 1995 నాటికి ఆ సమస్యకు ఇండియా ప్రధాన కార్యదర్శి అయ్యాడు ఆ తర్వాత తను ఆర్డిఎఫ్ అనే సంస్థలో పనిచేసినాడు పోలీసులు హోంశాఖ అధికారుల ప్రకారం అతను పనిచేసిన సంస్థలు మావోయిస్టు అనుబంధ సంస్థలు ఆరోపణలు సాయిబాబాకు మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణతో 2014లో మహారాష్ట్ర పోలీసు అరెస్టు చేశారు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలు నమోదు చేశారు ఈ కేసులో 2017 వరకు విచారించిన గడిచిరోలి జిల్లా స్పెషల్ కోర్ట్ సాయిబాబా తో పాటు మరో ఐదుగురికి జీవిత ఖైదీ విధించింది అతను నాగపూర్ జైల్లో అండాశల్లో ఏకాంతరలో ఉన్నాడు దీంతో 2021 ఫిబ్రవరిలో ఆయనను అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి నుంచి తొలగించిన సాయిబాబా గడ్చిరోలి జిల్లా శశాంక్ కోర్టు జీవిత ఖైదు తీర్పు పై బొంబాయి హైకోర్టులో అప్పీలు చేసినాడు పోలీసులు విధివిధానాలు పాటించలేదని కోర్టుకు తెలిపినారు దీంతో బొంబాయి హైకోర్టు 2022 లో సాయిబాబా పై కేసును పొట్టు వేసినారు కానీ వెంటనే మహారాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది దీనితో సుప్రీంకోర్టు సాయిబాబా విడుదలపై స్టే విధించింది నిర్దోషిగా తీర్పు ఇవ్వడంతో ఆయన 8 మార్చ్ 20 24 రోజున నాగపూర్ జైలు నుంచి బొంబాయి హైకోర్టు తీర్పు ఇచ్చిన రెండు రోజులు అనంతరం విడుదలయ్యారు మరణము జిఎం సాయిబాబా




అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోనే నిజాం వైజాగ్ విజ్ఞాన సంస్థ లింక్సో చేరి చికిత్స పొందుతూ 12 అక్టోబర్ 2024 రోజున మరణించిన ఆయనకు భార్య వసంత కుమార్తె మంజీరా ఉన్నారు. ఈరోజు ప్రొఫెసర్ సాయిబాబా గారు వర్ధంతి సందర్భంగా వారికి మరొకసారి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎల్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## ధార్ కుబీర్ గ్రామంలో మూడవ రోజు శ్రీ అన్నపూర్ణా దేవి స్వరూపంలో ఘనంగా పూజలందుకున్న దుర్గామాత.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.**
**తేది:**13-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామంలో శ్రీ అన్నపూర్ణా దేవి రూపంలో ఘనంగా పూజలందుకున్న దుర్గామాత.ముందుగా భక్తులు అమ్మవారి మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తి శ్రద్ధలతో,నియమ నిబంధనలతో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య మహిళలు, పిల్లలు, యువతీ, యువకులు మంగళ పట్టి భక్తి పాటలు పాడుతూ ధూపదీప నైవేద్యాలతో పూజించి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ, కోరిన కోరికలు తీర్చి, వర్షాలు సమృద్ధిగా కురిసి, గ్రామంలో పంటలు బాగా పండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, పిల్లలు, యువతీ, యువకులు పాల్గొన్నారు. దుర్గాదేవి (దుర్గమ్మ ) హిందూ ధర్మంలో పరమేశ్వరి, ఆదిశక్తి స్వరూపిణి, విశ్వాన్ని రక్షించే జగన్మాత . దుర్గా అంటే దాటడానికి కష్టమైన కోట దుఃఖాలను పోగొట్టేది అని అర్థం.ముఖ్యంగా మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడానికి సమస్త దేవతల తేజస్సు ( శక్తి) నుండి దుర్గాదేవి ఆవిర్భవించింది. తొమ్మిది రోజులు భీకర యుద్ధం చేసి పదవ రోజు (విజయదశమి) నాడు మహిషాసురుడిని సంహరించింది.సాధరణంగా దుర్గాదేవి సింహం లేదా పులిని అధిరోహించి చేతుల్లో వివిధ రకాల దివ్యా యుద్ధాలతో యోధా దేవతగా దర్శనమిస్తుంది. దేవి యొక్క రూపాలు: పార్వతీ, కాళి, గౌరి, లలితా దేవి, భవాని వంటి అనేక రూపాలు కలిగి ఉంటుంది.నవ దుర్గలు ఈ అమ్మ వారిని తొమ్మిది రూపాల్లో పూజిస్తారు. ప్రధాన పండుగలు: దేవీ శరన్నవరాత్రులు (దుర్గా పూజ), దుర్గాష్టమి , విజయ దశమి పండుగలను ఈ అమ్మవారికి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

# అమ్మవారి మండపాన్ని సందర్శించిన మాద్రి పృథ్వీరాజ్ గారు.

**అక్టోబర్ 13 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** దేవీ నవరాత్రుల సందర్భంగా పటాన్చెరు శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని మాద్రి పృథ్వీరాజ్ గారు సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీకాంత్, లడ్డు, సందీప్, ఉదయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించిన పృథ్వీరాజ్ గారు, భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ



కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.



మహాన్ న్యూస్

# గండికోట బ్రహ్మాజీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం

గండికోట బ్రహ్మాజీరావు గారి వర్తంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 23 డిసెంబర్ 1922 మరణము 12 అక్టోబర్ 2012 ప్రముఖ ఉత్తరాంధ్ర రచయిత సాహితీవేత్త ఆయన ఇంగ్లీషు తెలుగు సంస్కృతం భాషల్లో ఎంఏ పట్టబదులు సాంకేతిక రంగంలో ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీర్ సభ్యులు నివాస స్థలం విశాఖపట్నం తెలుగు కథానిక మీద పరిశోధన చేసి అనేక కథనానికి వివిధ పత్రికలు ప్రచురించబడినది జననము గండికోట బ్రహ్మాజీరావు 23 డిసెంబర్ గ్రామంలో జన్మించినాడు మరణము 12 అక్టోబర్ 2012 మరణ స్థలం పశ్చిమబెంగాల్లోని బర్నాపూర్ మరణ కారణం అస్వస్థత నివాస ప్రాంతం పొందూరు ఇతర పేర్లు గండికోట బ్రహ్మాజీరావు వృత్తి మొదటి తరగతి గజిటెడ్ ఆఫీసర్గా రైల్వే శాఖ ప్రసిద్ధి ప్రముఖ కవి సాహితీవేత్త రచయిత మతం హిందూ సంతానం ఆరుగురు కుమార్తెలు ఒక కుమారుడు జీవిత సత్యాగ్రహం సగటు మానవుని దైవందిన సమస్యలు పరిశీలించి తన రచనల్లో విలసించిన అక్షర సెల్ఫీ గండికోట ఈయన రచనలన్నీ వాస్తవిక జీవితానికి దర్పణాలు నిలుస్తాయి ఆయన కాకి పర్యాయపదంగా ఉన్న పొందూరు బ్రహ్మయ్య అగ్రహారం వీధిలో 23 డిసెంబర్ 1922 లో జన్మించిన అక్కడే ప్రాథమిక విద్యను పూర్తి చేశారు 16 ఏళ్ల వయసులో నుంచి కలం జులిపించినాడు తెలుగు ఆంగ్లం సంస్కృతం భాషలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు బెంగాల్లో రైల్వే విభాగంలో ఇంజనీర్గా పనిచేసిన 1980లో పదవి విరమణ చేసిన తర్వాత హల్దీ కోర్టులో ప్రత్యేక అధికారిగా ఏడాది పాటు పనిచేసిన ఆయన పదికి పైగా నవలలు అతిపెద్ద కథా సంపుటినే వివిధ గ్రంథాల కు అనువాదాలు చేసి అనేక బహుమతులు పొందారు రైల్వేలో అనేక హోదాలో పని చేస్తూనే సాహిత్య సేవ చేశారు ఉత్తరాంధ్ర ప్రవాస ఆంధ్ర బెంగాలీ జీవిత చిత్రాన్ని ముద్రణలో అందించినాడు వ్యక్తిగత జీవితము ఆయనకు ఏడుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు గండికోట బ్రహ్మాజీ 12 అక్టోబర్ 2012 రోజున శుక్రవారం నాడు కన్ను మూసినాడు పశ్చిమ బెంగాల్లోని బర్నాపూర్ లోని ఉద్యోగార్థమైన ఉన్న కుమారుడు విశ్వనాథ్ ఎవరు వస్తున్నారు ఇంటికి వెళ్లిన బ్రహ్మాజీరావు అశ్వతతో అక్కడే కన్నుమూశారు ఈరోజు గండికోట బ్రహ్మాజీరావు గారి వర్థంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షులు మరియు బీసీ ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారితో




శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు కర్నాటి

# కాసరనేని సదాశివ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

కాసరనేని సదాశివరావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 1923 నుండి 2012 వరకు ప్రముఖ ప్రజా వైద్యులు రైతు నాయకులు, విద్యాదాత ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు జననము కాసరనేని సదాశివరావు జననము 13 అక్టోబర్ 1923 రోజున గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో జన్మించినాడు మరణము 30 సెప్టెంబర్ 2012 వృత్తి వైద్యుడు రాజకీయ నాయకుడు దాత విద్యావేత్త తెలుగు భాషా సేవకుడు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీకి వ్యవస్థాప కార్యదర్శి ప్రసిద్ధి శాస్త్ర వైద్య చికిత్స రాజకీయ పార్టీ తెలుగుదేశం బార్ భార్య జయప్రదంబ పిల్లలు రాంబాల ఉమాబాల రమేష్ ఉష బాల నరేష్ తండ్రి రామశాస్త్రులు తల్లి భాగ్యమ్మ జననము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామం శివారు రామచంద్రపాలెం గారపాడు గ్రామంలో భాగ్యమ్మ రామశాస్త్రులు దంపతులకు 13 అక్టోబర్ 19 రోజున జన్మించినాడు వీరి మేనమామ పిన్నమనేని సూరయ్య స్వాతంత్ర ఉద్యమంలో జైలుకెళ్లిన దేశభక్తుడు మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చిన సదాశివరావు వైద్య విద్య అభ్యసించి శాస్త్ర వైద్య నిపుణులుగా పేరుగాంచినరు వైద్యునిగా పీపుల్స్ నర్సింగ్ హోమ్ పేరిట ప్రజా వైద్యశాలను గుంటూరులో ప్రారంభించిన సదాశివరావు దాదాపు అర్థ శశాబ్దం పాటు వైద్య వృత్తిలో కొనసాగినాడు మంచి హస్తవాసి గల డాక్టర్గా పేరు తెచ్చుకున్న సదాశివరావు పేద ప్రజల పట్ల ఉదారంగ వ్యవహరించేవాడు వృత్తిలో మానవత్వాన్ని వృత్తి విలువలను తూచా తప్పక పాటించేవాడు రాజకీయ జీవితం గ్రామీణ ప్రజలపై అపేక్షతతో రైతాంగ హక్కుల కొరకై సదాశివరావు రాజకీయ రంగ ప్రవేశం చేసిన 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా పత్తిపాడు నుండి పోటీ చేసి ఓడిపోయినాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత కొంతకాలానికి ఆ పార్టీలో చేరిన సదాశివరావు 1985లో పెద్దకూరపాడు నియోజకవర్గ నుండి శాసనసభకు ఎన్నికయ్యారు 1989లో మరల తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి పరాజయం పొందినాడు రాజకీయాల్లోనూ ఆయన తాను నమ్మిన విలువలకు కట్టుబడి ఉండేవాడు ప్రజాసేవ గుంటూరులోని ప్రతిష్టాత్మక నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీకి వ్యవస్థాపక కార్యదర్శిగా వ్యవహరించిన పాటు ఆ సంస్థకు అధ్యక్షునిగా వ్యవహరించినాడు ఈ నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గుంటూరులో 8 ప్రముఖ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి సాహితి సదస్సు పేరిట గుంటూరులో ఒక సాహిత్య వేదికను ఏర్పాటు చేసిన డాక్టర్ సదాశివరావు ఆ సమస్త ద్వారా






ప్రముఖ కవులను రచయితలను తాత్వికులను గుంటూరుకు ఆహ్వానించి వారి ప్రసంగాలను గుంటూరు ప్రజలకు వినిపించాడు ఈరోజు కాసులనేని సదాశివ గారి జయంతి సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యువకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# గులాబ్ చంద్ కటారియా గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్

గులాబ్ చంద్ కటారియా భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు అతను 8 సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఉదయపూర్ లోక్సభ నియోజకవర్గం నుండి ఎంపీగా ఎన్నికై రాజస్థాన్ మంత్రివర్గంలో మంత్రిగా పని చేసినాడు అతను 12 ఫిబ్రవరి 2023 నుండి 29 జూలై 20 24 వరకు అస్సాం గవర్నర్గా పనిచేసినాడు ప్రస్తుతం అతను 31 జూలై 20 24 నుండి పంజాబ్ గవర్నర్గా చండీగఢ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఉన్నారు 30వ పంజాబ్ గవర్నర్ చండీఘడ్ అడ్మినిస్ట్రేటివ్ క్యాబినెట్ మినిస్టర్ రాజస్థాన్ ప్రభుత్వం పదవీకాలం ఇరవై డిసెంబర్ 2013 నుండి 11 డిసెంబర్ 2018 వరకు రాజస్థాన్ శాసనసభ్యుడు పదవీకాలం 2023 నుండి 2023 ఫిబ్రవరి 16 వరకు పార్లమెంటు సభ్యుడు లోక్సభ 1989 నుండి 1991 వరకు భారతీయ జనతా పార్టీ రాజస్థాన్ అధ్యక్షుడు పదవీకాలం 27 మే 1999 నుండి 19 జూన్ 2000 వరకు 31 వ అస్సాం గవర్నర్ 22 ఫిబ్రవరి 20 23 నుండి 29 జూలై 20 24 వరకు రాజస్థాన్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు పదవీకాలం 17 జనవరి 2019 నుండి 16 ఫిబ్రవరి 2023 వరకు వ్యక్తిగత వివరాలు జననము 13 అక్టోబర్ 1944 వయస్సు 82 సంవత్సరములు జన్మస్థలం రాజ్ సమంద్ రాజపుతాన ఏజెన్సీ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం రాజస్థాన్ భారతదేశం జాతీయత భారతీయుడు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి అనిత కటార్య సంతానం 5 మంది నివాసం రాజ్ భవన్ చండీగఢ్ పంజాబ్ భారతదేశం మొత్తం రాజస్థాన్ ప్రభుత్వంలో 2013 నుండి 2018 వరకు 23 నుండి 2008 వరకు 1993 నుండి 1998 వరకు మంత్రిగా పనిచేశారు రాజస్థాన్లో బిజెపి సీనియర్ నాయకుడు పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు ఉదయపూర్ కు చెందినవాడు 1989 నుండి 1999 వరకు భారత పార్లమెంటు దిగువ సభ అయిన తొమ్మిదవ లోక్సభకు ప్రాతినిధ్యం వహించినాడు అతని 2019 నుండి 2023 వరకు 2013 నుండి 13 వరకు 2002 నుండి 2003 వరకు రాజస్థాన్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఉన్నారు అతను 1999 నుండి 2000 వరకు భారతీయ జనతా పార్టీ రాజస్థాన్ రాష్ట్ర యూనిట్ అధ్యక్షుడిగా పనిచేసిన 2003 నుండి 2023 వరకు ఉదయపూర్ నుండి 97 నుండి 1986 వరకు 1993 నుండి 2003 వరకు భారీ సర్జరీ నుండి రాజస్థాన్ శాసనసభకు శాసనసభ్యులు ఎన్నికయ్యాడు ఈరోజు గులాబ్జామ్ కటారియా గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్సి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు

గులాబ్ చంద్ కటారియా



గులాబ్ చంద్ కటారియా

30వ పంజాబ్ గవర్నరు

గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## బండి గోపాల్ రెడ్డి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు

బండి గోపాలరెడ్డి



| | |
|---|---|
| **జననం** | 1938 అక్టోబరు 12 |

బండి గోపాల్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ పుస్తక ప్రేమికుడు జర్నలిస్టు చరిత్రకారుడు వేమన బ్రౌన్ గురజాడ సి ఆర్ రెడ్డి తవ్వకప్పని మంతుడు రీసెర్చ్ గేరెల్లా భంగోరే అనే పేరుతో ప్రసిద్ధుడైన బండి గోపాల్ రెడ్డి 1938 నుండి 1982 వరకు పత్రిక రచయిత గొప్ప సాహిత్య పరిశోధకుడు విమర్శకుడు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సాధారణమైన రైతు కుటుంబంలో జన్మించిన బంగోరే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆనర్స్ వరకు చదువుకున్న ఆసక్తి కృషి మాత్రం సాహిత్యం పరిశోధన రంగాల్లోనే సాగింది ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదివే రోజుల్లో కొద్దికాలం స్రవంతి పేరుతోనే మరో పేరుతోనో ఒక పత్రిక నిర్వహించినాడు కోతి కాలం కడప జిల్లా సహకార బ్యాంకులో పనిచేసిన ప్రధానంగా పాత్రికేయునిగా పరిశోధనకున జీవించినాడు బంగోరే శ్రీమతి సుమిత్ర నెల్లూరు ప్రభుత్వ మహిళా కళాశాల దొడ్ల కౌసల్యమ కళాశాలలో అధ్యాపకురాలు గా పనిచేసే 2001లో కాబోలు పదవి విరమణ చేసి 2002 ప్రాంతంలో చనిపోయింది ఈ దంపతుల కుమారులు ఇద్దరు అమెరికాలో సితపడినారు జననము 12 అక్టోబర్ 1938 నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము 31 అక్టోబర్ 1982 వయస్సు 44 సంవత్సరంలో విద్య అయ్యప్ప పూర్వ విద్యార్థి ఆంధ్ర విశ్వవిద్యాలయం వృత్తి పాత్రికేయుడు రచయిత విమర్శకుడు నెల్లూరు స్థానిక చరిత్రలో ప్రారంభమైన కృషి విస్తరిస్తూ వేమన సిపి బ్రౌన్ గురజాడ వంటి పలువురి సాహిత్యం జీవితాలపై లోతైన పరిశోధనలతో తెలుగు సాహిత్య పరిశోధన రంగంలో సంచలనం సృష్టించినారు ఆ క్రమంలో బ్రౌన్ సాహిత్య కృషి పైన వేమనపై వేమన గురించి 20వ శతాబ్ది తొలినాలలో సాహిత కృషికి ప్రోత్సహించిన సి.ఆర్.రెడ్డి సాగించిన రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ వంటి వారి గురించి గురజాల జీవితం సాహిత్యాల గురించి వీరేశలింగం గురించి అజ్ఞాత చిత్రకారులు జర్నలిస్టుల గురించి ఇలా ఎన్నెన్నో అంశాల గురించి పరిశోధనలు పరిశోధనలు చేసినారు గురజాడ అప్పారావు కన్యాశుల్కం మొదటి కూర్పు రచించిన తాతాచెర్ల కథలు సి ఆర్ రెడ్డి ప్రసంగాలు వ్యాసాలు డాక్టర్ జే మంగమ్మ బుక్ ప్రింటింగ్ ఇన్ ఇండియా వంటివి ఎన్నో వెలికి తీసి పరిష్కరించి నోట్స్ రాసి ఫలు హోదాలో ప్రచురించినాడు స్వయంగా సిపి బ్రౌన్ జర్నలిజం చరిత్ర సిపి బ్రౌన్ సాహిత్య స్వీయ చరిత్ర బ్రౌన్ జాబుల్లో స్థానిక చరిత్ర శకలాలు ఉన్నవాళ్లపల్లి నవలలపై ప్రభుత్వ నిషేధాలు వంటి పలు అంశాలపై గ్రంథాలు రాశాడు భంగోరే పరిశోధనాల్లో వెలికి వచ్చిన అంశాల్లో గురజాడ అప్పారావు జన్మదిన బ్రిటిష్ ప్రభుత్వంపై తిరగబడ్డ నెల్లూరు అజ్ఞాత స్వాతంత్ర సమరయోధులు ఉన్నాయి ఎంతో ప్రియమైన విషయం పుస్తక సేకరణ పుస్తక పఠనం మేధావులతో రచయితలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం అతని హ్యాపీ నెల్లూరు జమీన్ రైతులు పనిచేస్తున్న కాలంలోనే నెల్లూరు వర్తమాన సమాజం గ్రంథాలయానికి కార్యదర్శి 1971 వరకు పనిచేసిన ఆ క్రమంలోనే తనకు గొప్ప గొప్ప కవి పండితులతో సాహిత్యం కలిగింది కావలి జోహార్ భారతి కాలేజీ రాజకీయశాఖ హెడ్ కెవిఆర్ తో పరిచయం స్నేహం వంగోరే సాహిత్య దృక్పథంతోనే పరిశోధనలు మార్పులు తెచ్చాయి జమీన్ రైతు పత్రిక సహాయ సంపాదకుడిగా 1964 నుండి 971 వరకు ఆ పైన ఏడాది పాటు మద్రాసు నేటి చెన్నైలో అమెరికా రిపోర్టర్లు పాత్రికేయులుగా పనిచేసే కాలంలోనే తమిళనాడు స్టేట్ లో తెలుగు జర్నలిజం చరిత్ర హరి సర్వోత్తమరావు స్వరాజ్ వంటి విషయాలను పరిశోధించినాడు దిగవల్లి శివరావు నా ఏకలవ్య శిష్యుడుగా ఆయన అడుగుజాడల్లో సితానిక చరిత్ర మీద పరిశోధన చేశారు కానీ రిపోర్టర్ మూత పడటంతో అక్కడ ఉద్యోగం మూడు నాలుగు ముచ్చట ఇది నెల్లూరు వచ్చి యూత్ కాంగ్రెస్ వార పత్రికలో కొన్ని నెలలు సంపాదక బాధ్యత స్వీకరించినాడు 1975 నుండి 1979 వరకు తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో సిపి బ్రౌన్ ప్రాజెక్టు రీసెర్చ్ అధికారిగా 1980 నుంచి ఏడాది పాటు ప్రభుత్వం వేమనపై ఏర్పరిచిన పరిశోధన ప్రాజెక్టులో ఆ పైన 1982 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కట్టమంచి రామలింగారెడ్డి గురించి ఏర్పరిచిన ప్రాజెక్టులో పనిచేసిన 1975 నుండి 1982 మధ్యకాలంలో పలు అకాడమిక్ రీసెర్చ్ ప్రాజెక్టులో పనిచేస్తూ తన పరిశోధన సంస్కృతి కరంగా ముగియకుండానే వాటి కాలం చెల్లిపోతూ అస్థిరమైన పరిస్థితుల్లో జీవితం పరిశోధన ప్రాజెక్టులో పరిస్థితులు వంటి కారణాలతో జీవిత చర్చ కోల్పోయినాడు ఎవరికి చెప్పకుండా నెల్లూరు విడిచిపెట్టి ఢిల్లీ హరిద్వార్ రిషికేష్ వంటి ప్రాంతాలు తిరిగి అశాంతితో 31 అక్టోబర్ 1982లో 44 సంవత్సరాల వయసులో బక్ర అనంగల్ ప్రాజెక్టు పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు బాగోరి చేసిన పరిశోధన కృషి ఎంతో ఉన్న రాసుకున్న నోట్స్ లోంచి విస్తరించి చేయాల్సిన పరిశోధనలు పరిష్కరించి చేయాల్సిన ప్రచూరణలు మరణానంతరం మిగిలిపోయే ఉన్నాయి. ఈరోజు బండి గోపాల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో కర్నాటి అలుపరిగా నియోధులు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

# ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ రిమ్స్ ఆస్పత్రిలో లోపించిన పారిశుద్ధ్యం, స్కానింగ్ కోసం గంటల తరబడి వేచి చూస్తున్న పేషెంట్లు.







మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో స్కానింగ్ కోసం వచ్చిన రోగులకు తగిన సదుపాయాలు లేకపోవడంతో.నానాతంటాలు పడుతున్నారు. ఆస్పత్రిలో రోజూ దాదాపు కొన్ని వందల మంది రోగులు చికిత్స కోసం సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. అయితే ఇక్కడ అల్ట్రా సౌండ్ స్కానింగ్ వార్డు లో రోగులకు సకాలంలో స్కానింగ్ తీయడానికి ఒకే ఒక్క మిషన్ ఉండడంతో సమయం సరిపోక వారికి 10 నుంచి 15 రోజులు గడువు పడుతుందని తర్వాత రావాలని అక్కడున్న వైద్యులు చెబుతున్నారు. దీంతో చేసేదేమీలేక తిరిగి వారి వారి ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సరిపడా కొత్త స్కానింగ్ మిషన్ అందుబాటులో ఉంచాలని చెబుతున్నారు. అలాగే మూత్ర శాలలు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలియ చేస్తున్నారు. ముఖ్యంగా మూత్ర శాలలో మందు బాటిళ్లు దర్శనమిస్తున్నాయని పలువురు రోగులు అంటున్నారు. పేరుకే పెద్ద ఆసుపత్రి అని, దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిని ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని కొందరు మహిళలు అంటున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమము షాపునగర్ కూన శ్రీశైలం గౌడ్ నాయకుని నివాసములో.



**మహాను న్యూస్ అక్టోబర్ 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**
కుత్బుల్లాపూర్:-... షాపూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో బుధవారం రోజున 14/10/26,, ఉదయము 9 గంటల 30 నిమిషా లు, సమయమున హైదరాబాద్--- రంగారెడ్డి--- మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా ఇత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించు చున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పత్రికా ప్రకటనకు విడుదల చేసినారు.

## సుభాష్ నగర్ కు చెందిన పలువురు నాయకులు కొలను హనుమంత రెడ్డి సమక్షమున కాంగ్రెస్ పార్టీలో చేరిక.




**మహాను న్యూస్ అక్టోబర్ 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**
మంగళవారం రోజున కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సుభాష్ నగర్ 290 వ డివిజన్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి సమక్షమున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన నాయకులకి కార్యకర్తలకి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ ము కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎండి నదీమ్, ఏం డి తంజిత్, ఎండి రఫిక్, ఎండి మునాఫ్, ఎండి సమాధి, ఎండి హ్యాపీ, ఎండి ఉస్మాన్, ఎండి ఇర్బాన్, ఎండి కాలేజ్, ఎండి ఆజేష్ తదితరులు ఉన్నారు.

# శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్



శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శబరిమల, పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా పలు కఠినమైన ఆంక్షలు విధిస్తూ పథనంతిట్ట జిల్లా కలెక్టర్ ఎ. నిజాముద్దీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించారు.

**ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై పూర్తి నిషేధం**

శబరిమల సన్నిధానం, పంబ, నిలక్కల్ ప్రాంతాల్లో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై జిల్లా కలెక్టర్ పూర్తి నిషేధం విధించారు. సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, దీనివల్ల తోపులాటలు జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది, భద్రతా అధికారిక అవసరాల కోసం చేపట్టే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది.

**డ్రోన్‌ల వినియోగంపై పూర్తి నిషేధం**

దీంతో పాటు యాత్రా సీజన్‌లో సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా అటవీ ప్రాంతాల్లో అనధికారిక అవసరాల కోసం డ్రోన్‌ల వినియోగంపై పూర్తి నిషేధం విధించింది. జిల్లా పోలీస్ చీఫ్ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే అధికారిక అవసరాల కోసం డ్రోన్‌లను ఉపయోగించడానికి భద్రతా సంస్థలకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు అత్యంత సున్నితమైనవి. ఉత్సవ సమయంలో ఈ ప్రాంతాలకు భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి ప్రాంతాల్లో అనుమతి లేకుండా డ్రోన్‌లను నడపడం భక్తుల భద్రతకు, గోప్యతకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది. అంతేకాకుండా డ్రోన్‌లు భద్రతా వ్యవస్థకు తీవ్ర సవాలుగా మారడంతో పాటు అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని అధికారులు తెలిపారు.

**యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయకూడదు**

ఇంకా నవంబర్ 11 నుంచి 2027 జనవరి 25 వరకు పంబ నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయడాన్ని నిషేధించింది. వడసేరికర నుంచి అత్తతోడు వరకు ఉన్న మార్గాల పక్కన పశువులను కట్టేయడం, మేపడాన్ని కూడా కలెక్టర్ నిషేధించారు. అదనంగా యాత్రా సమయంలో లాహ- సన్నిధానం మధ్య నడిచే హోటళ్లలో ఒకేసారి నిల్వ చేయగల గ్యాస్ సిలిండర్ల గరిష్ట సంఖ్యను ఐదుకు పరిమితం చేశారు. ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ప్రమాదకరమైన రీతిలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడాన్ని నిషేధించింది.

**మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు**

ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి శబరిమలకు వెళ్లే రహదారుల పక్కన, నీలక్కల్ వద్ద, ఇతర పార్కింగ్ స్థలాల్లో నిలిపి ఉంచిన వాహనాల దగ్గర వంట చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ సమయంలో లాహా నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గాల్లో ఉన్న హోటళ్ల మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు విధించారు.

**మండల యాత్రకు విస్తృత ఏర్పాట్లు**

మండల యాత్ర ప్రారంభానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో జిల్లా యంత్రాంగం ఈ నిబంధనలను కఠినతరం చేసింది. భక్తులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తూనే, భద్రతా విషయాల్లో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. శబరిమల, దాని పరిసర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పర్యావరణ అనుకూల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షితమైన యాత్రను సులభతరం చేయడమే జిల్లా యంత్రాంగం యొక్క అంతిమ లక్ష్యమని అధికారులు చెప్పారు.

## దేవి నవరాత్రుల్లో భాగంగా ఈరోజు పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం,







**అక్టోబర్ 13 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** రామచంద్రపురం డివిజన్, భారతి నగర్ డివిజన్ లో ఉన్న కనుకుంట, ఓల్డ్ ఎంఐజి, ఓల్డ్ ఆర్సిపురంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన రామచంద్రపురం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.

## నూతన గోనిది డైరీ మిల్క్ స్టోర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.



**మహాను న్యూస్ అక్టోబర్ 13 మేడ్చల్ విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్.** అక్టోబర్ 13వ తేదీన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ రోడా మేస్త్రి నగర్లో నూతనముగా ఏర్పాటుచేసిన గోనిది డైరీ మిల్క్ స్టోర్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందిస్తూ వినియోగదారుల ఆధార అభిమానులు చుర కొనాలని వ్యాపారంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వాకులు సతీష్, కొండప డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, అనీఫ్, ఉదయ్ రాజేష్ రవి తదితరులు పాల్గొన్నారు. తదుపరి శ్రీశైలం గౌడ్ స్టోర్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే-

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రతిపక్షాల తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ సాధిస్తున్న అపారమైన ప్రజాదరణను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ాx= సాకుతో దేశంలోకి చొరబాటుదారులను ఓటర్లుగా మార్చాలనే కాంగ్రెస్ కుట్రలను దేశ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కూటమికి ఘోర పరాజయం తప్పదని అమిత్ షా జోస్యం చెప్పారు. బీజేపీ, మోదీల విజయాన్ని ఏదో ఒక కారణం చెప్పి కొట్టిపారేసే బదులు, కాంగ్రెస్ పార్టీ తమ వైఫల్యాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు సుదీర్ఘకాలం ఏలిన రాష్ట్రంలోనే గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నిక కూడా గెలవలేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. కల్పిత మీడియా ఈవెంట్లు, నిరంతర అబద్ధాల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం సాధ్యం కాదని హితవు పలికారు. వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించబోతోందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఆయన మిత్రపక్షాలు వరుసగా నాలుగో ఓటమికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. “బీజేపీ, మోదీ సాధిస్తున్న ప్రజాదరణను కేవలం ఒక ఎస్ఐఆర్ కారణమని కొట్టిపారేస్తున్నారు. మీరు నిజానికి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు మీరు సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న ఒక పెద్ద రాష్ట్రంలో(గుజరాత్‌లో), గత 41 ఏళ్లుగా ఒక్క ఎన్నికల్లో కూడా గెలవలేకపోయారు. ఇది మీ పార్టీ తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన విషయం. ఇటీవలే దేశంలో మూడు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ాx= ముసుగులో చొరబాటుదారులకు రక్షణ కల్పించే మీ వ్యూహాన్ని దేశప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. ఇకపై వారు మీ కుతంత్రాలకు లొంగరని నేను రాహుల్ గాంధీకి చెప్పాలనుకుంటున్నాను. 2029లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని రాహుల్, ఆయన సహచరులకు కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే భారీ మెజారిటీని సాధించబోతోంది. కాంగ్రెస్ మరొక పరాజయం వైపు, వరుసగా నాల్గో ఓటమి వైపు పయనిస్తోంది. దేశప్రజలు మోదీ, బీజేపీ, ఎన్డీయే వెంటే ఉన్నారు. ఈ సత్యాన్ని మీరు తిరస్కరించలేరు.” రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా తెలిపారు. గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందిందన్నారు. ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అన్ని ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని, అందుకే కొత్తగా బ్యాలెట్ బాక్సులు అంటోందని ఎద్దేవా చేశారు. ఇవే ఈవీఎంలతో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది కదాని అడిగారు. మీడియా దృష్టిని ఆకర్షించేందుకే ఈ ఆందోళనలు చేస్తుందని దుయ్యబట్టారు. “ఇటీవల దేశంలోని మూడు రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో ఉప ఎన్నికలు జరిగాయి. బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదు. నౌగావ్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి 1,42,000 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీజేపీ ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి కైవసం చేసుకుంది. నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి 76శాతం ఓట్లతో గెలిచి 1,22,000 ఓట్ల భారీ ఆధిక్యాన్ని సాధించారు. బంగాల్‌లోని రెజీనగర్‌లో బీజేపీ 75,000కు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించి తృణమూల్ నుంచి ఆ స్థానాన్ని చేజిక్కించుకుంది. అలాగే పుదుచ్చేరిలో